తన సమస్యలకు మృత్యువే పరిష్కారమనుకున్న ఆమె ఏం చేసింది?

# నిర్ణయం

## నందిగం జయలక్ష్మి కథ

ఆమె మనసంతా నల్లని శ్రావణ మేఘాలు కమ్మినట్టు వుంది. కళ్లు వర్షిస్తున్న శ్రావణ మేఘాలే అయ్యాయి.

వారం క్రితం జరిగిన సంఘటనలు ఆమె మనసును మరీ కల్లోలపరిచాయి. ఆ సంఘటనలు మళ్లీ మళ్లీ కళ్లముందు నిలిచాయి.

భాగ్యనగరంలో వుంది భాగ్యవంతురాలైన చెల్లెలు. చెల్లెలి సంసారం అచ్చట ముచ్చట చూసినట్లు వుంటుంది, హైదరాబాద్ చూసినట్లు వుంటుంది అని ఆమె పెద్దక్క సునంద, బావ రాఘవ పిల్లలతో వచ్చారు. పెళ్లయిన ఎనిమిది సంవత్సరాలకు వచ్చింది అక్క. విజయవాడ దగ్గర పల్లెటూరు. వ్యవసాయం, కోళ్లఫారం, పశువుల పెంపకంతో వాళ్లకి తీరుబాటు తక్కువ. రాక రాక వచ్చినందుకు తానెంత సంతోషపడిందో! ప్చ్! ఏం లాభం! ఆ ఆనందం భర్త శ్రీధర్ ప్రవర్తనతో ఆవిరైపోయింది.

భర్త ప్రవర్తనతో విసిగిపోయిన తన మనసు 'వాళ్లెప్పుడు వెళతారా' అనే స్థితికి వచ్చింది.

ఆరోజు అక్కడ ''ఏమండీ మరిదిగారు, ఈ రోజు మమ్మల్ని టాంక్‌బండ్‌కి తీసుకువెళ్లండి. పిల్లలు ఆ బుద్ధ విగ్రహాన్ని చూడాలని మరీ ముచ్చటపడుతున్నారు'' అంది.


దానికి ఆయన పొలయిట్‌గా ఏమైనా చెప్పొచ్చు.

ఆహా! అలా చెప్తే తాను ఇలా ఎందుకు చింతిస్తూ కూర్చుంటుంది?

''నేను చేసే ఉద్యోగానికి డిపార్ట్‌మెంట్ తరపున జీప్ వుండదు. మీరు వీలు చూసుకుని చూసి రండి''

అప్పుడు తన అక్క ముఖం చూడలేక పని వున్నట్లు కిచెన్‌లోకి తప్పుకుంది.

అక్క పిల్లలు శిరీష, సుమ ''బాబాయ్! ఈరోజు మమ్మల్ని జూలాజికల్ పార్కుకి తీసుకెళ్లరూ'' అంటూ గారాలు పోయారు.



''ఆహా పార్కు ఎందుకర్రా! ఈ నాలుగు రోజులనుండి మీ గోలే పార్కులో సందడిని మించిపోతే''

అంతే! ఆ పిల్లలు వెళ్లేవరకు మరేమీ అడగలా.

ఆ ఉన్న వారం రోజులుకూడా తనకి హెచ్చరికలు.

ఈవెనింగ్ టిఫిన్స్ పెట్టుకోకు, సినిమాలు, షాపింగ్స్ అని బయలుదేరకు.

నైట్ బెడ్‌చేరగానే 'డిన్నర్ దగ్గర డిషెస్. అవెందుకు చేయాలి. ఇవెందుకు ఎక్కువచేశావ్ట్స్, కాస్త గొప్పలు తగ్గించుకో' అంటూ తల నొప్పి తెప్పించే హితబోధ.

ఆ మాటలకే తనమూడ్ ఆఫ్ అవడం, శ్రీధర్ లైట్ ఆఫ్‌చేసి అలిసిన మనసు శరీరంపై... ఓ మంచి మాటన్నా లేకుండానే తనపని పూర్తిచేసుకుని నిద్ర.

ఆ సమయంలో ఎక్కడలేని నిస్సహాయత!!

అక్కవాళ్లు బాధపడకుండా తనే ప్రక్క ఫ్లాట్‌వాళ్ల అబ్బాయి సుధీర్‌ని తోడిచ్చి వాళ్లకి బిర్లామందిర్, టాంక్‌బండ్, గోల్కొండ ఖిల్లా, ఇందిరాపార్కు, ప్లానిటోరియం ఇలా అన్నీ చూపించింది.

అక్క వాళ్లతో తాము కలిసి వెళ్లి చూపిస్తే ఎంత బాగుండేది! వాళ్లతో కలిసి చూస్తూ సరదాగా గడపాలని ఉబలాటపడింది. ఏం లాభం? తనమాట సాగితేనా?

వాళ్లే వెళతానంటే సుధీర్‌ని చూపించమని చెప్పానంది.

తానే డబ్బు ఇచ్చి సుధీర్‌ని తోడిచ్చి పంపినట్లు చెప్పలేదు భర్తతో.

తన ఇంట్లో తనే అస్వతంత్రురాలిగా వుండడం ఆమెకు బాధ కలిగించింది.

వెళ్లేటప్పుడు అక్కకి 100 రూపాయలు ఇమ్మని భర్త ఇచ్చి వెళ్లాడు. అంతవరకు కొంత సంతోషమే. అలా పసుపు కుంకుమ కింద ఇమ్మన్నందుకు. కాని 100 రూపాయలకు ఏమి మంచి చీర వస్తుంది?

ఆయన ఆఫీస్‌కి వెళ్లాక అక్క వాళ్లు వెళ్లడం కొంత అదృష్టం. తాను దాచుకున్న డబ్బు 1000 కలిపి రాక రాక వచ్చినందుకు అందర్నీ బట్టలు తీసుకోమని ఇచ్చింది.

ఈ వారం రోజుల్లో అక్క తన స్థితి అర్థం చేసుకున్నట్లు వుంది దగ్గరగా చూస్తూ. వెళుతూ వెళుతూ తాను కళ్లనీళ్లు పెట్టుకుంటూ నా కళ్లు తుడిచింది.

అదేమో! అక్కయినా సరే తాను, తన పరిస్థితి వాళ్లకి తెలియడం ఆమెకు నచ్చలేదు. అప్పుడప్పుడు ఆమెకు తన లైఫ్ ప్రిజన్ లైఫ్‌లా అనిపిస్తుంది. అలాంటప్పుడు ఆమె చచ్చిపోవాలనుకుంటుంది.

ఇంతకీ ఆమె ఎవరో చెప్పలేదుకదూ... ఆమే ఈ కథానాయకి సీత.

సీత అని ఆ పేరు ఆమెకు తల్లిదండ్రులు ఎందుకు పెట్టారో కాని సీతమ్మకున్న ఓర్పు ఈమెకూ వుంది.

కొడుకు సమీర్, కూతురు విహార కాన్వెంట్‌నుండి వచ్చి-

''అమ్మా, ఏమైనా పెట్టు'' అంటూ కాళ్లు కడుక్కువచ్చి తల్లిని చూసి ''ఏమ్మా అలా వున్నావ్? ప్రాణం బాగోలేదా'' అంది విహార తల్లిని చూసి పెద్ద ఆరిందలా.

''మమ్మీని విసిగించకు. కిచెన్‌లో ఏమైనా వున్నాయేమో చూస్తానుండు'' అంటూ లోపలికి వెళ్లాడు సమీర్.

పిల్లల రాకతో సీత సంఘర్షితమైన మనో స్రవంతికి ఆనకట్ట వేసి లేచింది.

◆ ✣ ◆

ఆరోజు శ్రీధర్ రావడంతోనే చాలా చిరాకుపడుతూ కనిపించాడు. సీత టీ ఇస్తూ ''ఏమిటండీ అలా వున్నారు? ఆఫీసులో వర్కెగాని ఎక్కువయిందా?'' అంది.

''ఆఫీస్‌లో కాదు. ఇంట్లోనే'' అన్నాడు కోపంగా.

''అదెలా? నేనేం మీకు పని కల్పిస్తున్నానండీ'' అంది అర్థంగాక.

''పని కల్పించడమంటే ఇంట్లో పని చేయడమనేనా? రెండు సంపాదనలుంటేగాని ఈ హైదరాబాద్‌లో నెగ్గుకురాలేరు. నాలాంటి ఒక

సంపాదనవాడి పాట్లు సర్కాస్ ఫీట్లే... నా కొలీగ్ రంబాబు ఈ మధ్యే ఫ్లాట్ కొన్నాడు. అలాగే శేఖరం ఇల్లు కట్టబోతున్నాడు. శ్రీమంతుల అమ్మాయిని చేసుకుని మంచి కట్నం పుచ్చుకున్నాడు. నేనూ వున్నాను ఎందుకు? గ్రాడ్యుయేట్ అయిన భార్య ఇంట్లో వుంది. మీ వాళ్లు ఇచ్చారు. ముష్టి ముప్పై కట్నం'' సీత మాట్లాడించడం ఆలస్యం అక్కసు తా వెళ్లగక్కాడు.

కాసేపు ఏం మాట్లాడాలో తోచలేదు సీతకు. శ్రీధర్ అన్న మాటల్లో తానెంతవరకు బాధ్యురాలో తనకి తెలుసు. 'పిండికొద్దీ రొట్టె' అన్నట్లు వెనక ఆస్తికాని, కంటిముందు మంచి ఉద్యోగంకాని వుంటే ఇస్తారు ఎక్కువ కట్నాలు. శేఖరంకి పల్లెలో పొలం వుంది. ఇచ్చి వుంటారు. ఈయనకు ఏమీ లేదు. ఆ సంగతి తెలియదా? తను ఆమాట పైకి అనగలదా?

అక్కడికి ధైర్యంచేసి ''పెళ్లయినకొత్తలో మంచి ప్రైవేట్ కంపెనీలో ఇంటర్వ్యూ వస్తే మీరే వద్దన్నారుకదండీ'' అంది.

''అవును. వద్దన్నాను. ఆ ఉద్యోగం చేసే ఆడవాళ్లంతా ఇంట్లో భర్తల్ని కేర్ చెయ్యరు. బస్ జర్నీలో ప్రతి వెధవ వేసే వెకిలివేషాలు భరించాలని వద్దన్నాను. లేదా కొందరు మా ఆఫీసులో వనజ, పద్మినీలలా మగవాళ్లతో హొయలు పోతారు. అందుకే వద్దన్నాను''


ఆ మాటలతో సీత మనసు అగాధంలోకి పడిపోయింది. భర్తకి స్త్రీలపట్లగల చులకనభావానికి హృదయం బాధతో నిండింది.

పోనీ, ఇప్పుడు పిల్లలుకూడా కాన్వెంట్‌కి వెళ్తున్నారుగా ఏమైనా ప్రయత్నించండి. జాబ్ చేస్తాను. మీకు కొంత చేదోడువాదోడుగా వున్నట్లుంటుంది'' అంది కన్విన్స్ చేస్తూ.

''ఆహా! మీ నాన్న పెట్టిన ఆఫీసులు, ఫ్యాక్టరీలు ఏమీ లేవు అంత త్వరగా దొరకను''

ఆ మాటలు సీతకు చెంపపెట్టు పెట్టినట్లు అనిపించాయి. ఆ విషయమే వృధువుగా చర్చించుకుని ఒకనిర్ణయానికి రావచ్చు. శ్రీధర్‌లోని ఆ పెళుసు దురుసు స్వభావమే ఆమెకు నచ్చదు. మనసు గాయపడిన సందర్భాలలో తనని తాను ఓదార్చుకోలేనప్పుడు ఆమె చనిపోవాలనుకుంటుంది.

ఆఫీస్‌లోని కొలీగ్స్ మరి తెలిసిన ఇతరులను పోల్చుకుని సీత ఉద్యోగం చేయని విషయాన్ని



శ్రీధర్ పదేపదే సూటిపోటీ అనడం ఎక్కువైంది. ఆమె పరిస్థితి పెనంమీదనుండి పొయ్యిలో పడినట్లయింది.

◆ ❖ ◆

ఏ కొంచెం ఏకాంతం దొరికినా అందమైన స్వప్నంలాంటి బాల్యాన్ని, కాలేజీ జీవితాల్ని తలచుకోవడం సీతకు సంతోషాన్నిస్తుంది. గతకాలపు సంతృప్తే వర్తమానానికి ప్రాణం పోస్తుంది.

ఎందుకో! జీవితం ఇంత బరువుగా వుంది. అర్థంగాని పజిల్‌లా, అపస్వరాలతో కూడిన సంగీతంలా.

జీవితం సుమధురసంగీతంలా వుండాలి. శృతి చేయడం రాకపోతే ఇంతే! అక్కడికి తనెంతో ఓర్పుగానే వుంటోంది.

చిన్నప్పుడు ఇంట్లో ఎంతో మంచి పూలతోట వుండేది. పూలన్నా, మొక్కల్ని పెంచడమన్నా తనకెంతో ఇష్టం. ఏదీ ఈ అపార్ట్‌మెంట్స్‌లో నాలుగు మొక్కల్ని మించి పెంచుకోను వీలుకాదు. వాసనగల పూలన్నీ సాయంత్రాలే పూస్తాయి. చైనా బాక్స్ నైట్ క్వీన్, సంపెంగ, విరజాజి, మల్లె అన్నీ... రంగురంగుల పూల అందానికి అబ్బురపడేది. అందమైన పూలు పగలు వికసిస్తాయి. భగవంతుని రసికతకు, స్వారస్యానికి ముగ్ధురాలయ్యేది.

ఇప్పుడనిపిస్తుంది. మనసులు కలవని మనుషుల్ని కలిపి ఒకే బాటపై జీవితాంతం నడిపించే భగవంతుని చూస్తే ఆ స్వారస్యం దేవునికి లేదేమో' అని.

తాగుబోతు భర్త అయిన ఇల్లాల్ని చూసి అయ్యో అంటారు. తిరుగుబోతు అయిన నర్తగల స్త్రీని చూసి పాపం అంటారు. కాని తనలాంటివాళ్లని చూస్తే సీకేం తక్కువ అనుకుంటారు. అలా అని తాను ఇతరుల సానుభూతి కోరుకోవడం లేదు.

ఆ సీత నోరు విప్పి రాముని వలన తాను సుఖపడలేదంటే ఆమెను ఏమనేవారో! మరి రాముణ్ణి దేవుడనేవారో కాదో! దమయంతి, చంద్రమతిల చరిత్ర అంతే!!

స్త్రీలు ఓర్పు కలిగి వున్నంతవరకే పురుషుల ఔన్నత్యం.

ఆమె ఆలోచనలకు అంతరాయం. కలిగిస్తూ కాలింగ్‌బెల్ మ్రోగింది.

ఎవరా అని తలుపు తీస్తే సుస్మిత! కాలేజీమేట. ప్రాణ స్నేహితురాలు. అనుకోని ఆమె రాకతో సీత మనసు సంతోష తరంగిణి అయింది. క్షేమ సమాచారాలయ్యాక మంచి టీ చేసి చెరో కప్పు తెచ్చింది సీత.

''ఏమిటే! ఇలా హఠాత్తుగా తళుక్కున మెరుపుతీగలా వచ్చావ్'' అంది.

''మా బంధువుల ఇంట్లో పెళ్లి. రామాంతపూర్‌లో. ఇద్దరం వద్దాం అనుకున్నాం. ఆయనకి ఆఫీసులో హెవీవర్క్ వుందట. వీలు కాదన్నారు. సరే నేనే వచ్చా. బాగా కబుర్లు చెప్పుకోవచ్చని రేపు శలవుకూడా పెట్టి వచ్చా''

''చాలా సంతోషమే!'' అంది సీత.

''మీ స్వీట్ హోమ్ సంగతులేమిటే'' అంది సుస్మిత.

''వారికి మంచి జాబే. బాగా చూసుకుంటారు. పిల్లలు బాగా చదువుతారు. సో నీవన్నట్లు స్వీట్‌హోమే. నేనే ఖాళీగా వుంటున్నా'' అంది నవ్వుతూ.

''ఆ నీకెందుకులేవే జాబ్. చక్కగా పిల్లల్ని చూసుకుంటూ శ్రీవారి ముద్దుముచ్చట్లలో మునిగిపోక.

నేనుచూడు నా జాబ్ టైమింగ్స్‌కి వీలుకాక, పిల్లల్ని బాగా చదివించాలనే వారి తాపత్రయానికి వాళ్లని రెసిడెన్షియల్‌స్కూల్లో పెట్టాం. కాని నాకయితే 'ఈ పరుగెందుకా' అనిపిస్తుంది. పిల్లలకి తగిన ప్రేమ

అందించలేకపోతున్నాం'' అనుకుంటాను'' అంది బరువుగా నిశ్వసిస్తూ.

''స్మితా, ఏమైనా రచనలు చేస్తున్నావా? ఏదో ఆమధ్య కొన్నిసార్లు నీ పేరు చూశా'' సీత టాపిక్ మార్చింది ఆమె మనసు అర్థం చేసుకుని.

''ఎక్కడే టైం? ఏవో అప్పుడప్పుడు వ్రాస్తున్నా''

రాత్రి పెళ్లిలో అలసి వుందేమో సుస్మిత భోజనం చెయ్యగానే నిద్రపోయింది.

ఆమె నిద్ర లేచేసరికి సీత వేడివేడి పకోడి తెచ్చింది. ఇంతలో పిల్లలు వచ్చారు.

అందరూ టిఫిన్ చేశాక కాసేపు క్యారమ్స్ ఆడారు. ఇంతలో శ్రీధర్ వచ్చాడు. సీత స్నేహితురాల్ని భర్తకి పరిచయం చేసింది. ఓ అరగంట ఆమెతో మాట్లాడాక శ్రీధర్ ప్రొద్దున్న పూర్తిచేయని న్యూస్ పేపర్లు ముందేసుకుని కూర్చున్నాడు. వార్తలన్నీ చదవడం భర్తకున్న ఓ మంచి లక్షణం అనుకుంటుంది సీత.

సుస్మిత పిల్లలకేవో ఆసక్తిదాయకమైన విషయాలు చెప్తోంది. రైటర్ అవడంవలనేమో మరీ చక్కగా చెప్తోంది. పిల్లలకు సుస్మిత బాగా నచ్చింది.

◆ ◆ ◆

శ్రీధర్ ఆఫీస్‌కి, పిల్లలు స్కూల్‌కి వెళ్లగానే మళ్లీ స్నేహితురాళ్లిద్దరూ కబుర్లలో పడిపోయారు.

''స్మితా! మన ఫ్రెండ్స్ ఎవరెవరు కనబడుతున్నారు? వాళ్ల సంగతులేమిటి? నువ్వు విజయవాడలోనేగా వుంటున్నావ్. మనవాళ్లు నీకు కనిపిస్తూ వుండవచ్చు''

''ప్చ్! ఏమిటో కొందరి సంసారాలు గూర్చి చెప్తే నీవు బాధపడతావ్''

''సునీత గుర్తుందా?''

''ఆ... ''

''భర్తని వదిలేసి వచ్చింది. వాళ్ల అమ్మవాళ్లతోపాటు పటమటలో వుంటోంది. ఆమధ్య నేను ఒకసారి వాళ్ల ఇంటికి వెళ్లాను. సునీత ఓ ప్రైవేటు కాన్వెంట్‌లో జాబ్ చేస్తోంది. ఏం జాబ్ చేస్తేమాత్రం ఏమంది? వాళ్లమ్మగారయితే దీనిని తలచుకుని ఎంత బాధపడుతున్నారో''

''ఇంతకీ భర్తని వదిలేసి ఎందుకు వచ్చింది'' అంది సీత.

''అది చెప్పే కారణాలు మనకు చిన్నవిగా అనిపించవచ్చుకాని అది రాజీపడలేకపోయిందేమో!''


## తప్పు!

ఓ పత్రికలో ప్రశ్నలు-జవాబులు శీర్షికకు ఓ యువకుడు ఇలా ఓ ప్రశ్న పంపాడు.

''నా వయసు ఇరవై. మొన్నోరోజు అర్ధరాత్రి రెండింటికి ఇంటికి చేరుకున్నాను. నా తల్లిదండ్రులు నేనేదో పెద్ద తప్పిదం చేసినట్లుగా తిట్టారు. నిజంగానే తప్పుచేశానా?''

''జ్ఞాపకం తెచ్చుకుందుకు ప్రయత్నించండి'' అని సమాధానం ఇచ్చారు ఆ సంపాదకులు.

-పి.ఆర్.బద్దిగం (కరీంనగర్)



''అబ్బ! అసలు విషయం చెప్పవే'' సస్పెన్స్ భరించలేక విసుక్కుంది సీత.

''ఏముంది? అన్నిటికీ రేషనేనట. పుట్టింటికి వెళ్లేటప్పుడు కూడా ఆయనే ఖచ్చితంగా డబ్బు ఇచ్చి పంపుతాడట. డబ్బుకి 24 గంటలు లెక్క చూసుకుంటాడట. ఆఖరికి సిలిండర్ ఎన్నిరోజులురావాలో కూడా ఆయన ఇష్టమేనట. కరెంటు ఎక్కువ కాలుస్తున్నావని, కూరలు ఎక్కువ వండి వేస్టు చేస్తున్నావని, అలా ప్రతి విషయానికి అజట. ఒకసారి డైనింగ్ టేబుల్ సెట్‌లోని రెండు పళ్లేలు పగలగొట్టిందట. పెద్ద గొడవ. వట్టి పిసినారి మనిషి. నాకు వద్దు. నాకు మాత్రం అతనితో సంసారం ఉక్కిరి బిక్కిరయినట్లు వుంటోంది'' అంది సునీత విసుగ్గా నాతో.

సీత భారంగా నిట్టూరుస్తూ ''ఈ విషయాల్లో మా ఇంట్లోనూ అతీతులు కారులే అనుకుంది మనసులో.

''నువ్వెందుకే అప్‌సెట్ అయిపోయావ్'' అంది సుస్మిత.

''ఆ... ఏమీ లేదు. వాళ్ల అమ్మా నాన్న ఏమంటున్నారే మరి'' అంది సీత మాట మారుస్తూ.

''దానినే ఎడ్జస్ట్ అవమంటారు. ఇది సుతరాము వినదు. వాళ్లయితే ఎంత బాధపడుతున్నారో. మీకుకష్టమయితే బయట వుంటానంటుంది కాని అతనిదగ్గరకు వెళ్లనంటుంది. ఇదీ వరసమ్మా'' అని వాళ్లమ్మ కళ్లనీళ్లు పెట్టుకుంది.

సీత మౌనంగా వుండిపోయింది.

''ప్రేమించి పెళ్లిచేసుకుని మధ్యలో చదువు మానేసింది. ఆ పరిమళ ఎప్పుడైనా కనిపిస్తుందా?'' అందిసీత.

''పరిమళే ఒకసారి బీసెంట్ రోడ్‌లో కనిపించి వాళ్ల ఇంటికి తీసుకెళ్లింది. మొగల్రాజపురంలో వాళ్ల ఇల్లు. అబ్బ! దాని ఇల్లు నిజంగా ఇంద్రభవనంలా వుందే. వాళ్లకి టౌనులో పెద్ద మెడికల్ షాపులు, బిజినెస్ కాంప్లెక్స్‌లు వున్నాయట. అంతా బాగానే వుంది. చిన్న అపశ్రుతి.

పరిమళ అందమైందనేగా ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. తను ప్రక్కన వుంటే తప్ప ఎక్కడకు వెళ్లనీయడట. పార్టీలప్పుడయితే ఎవరైనా చూస్తే భరించలేడట. బాగానే వుంది ప్రేమ అనుకోవచ్చు. కాని నీ అందాన్నివాళ్లు అలా చూస్తున్నప్పుడునీవు ఎలా ఫీలవుతావ్'' అంటాడట.

నీ అందానికి సరైన వెలకట్టిన షరాబును నేను. అందుకే కార్లలో తిర్గగలుగుతున్నావ్. మీ నాన్నవాళ్లు తెచ్చే ఏ ఎల్.డి.సి.నో చేసుకుంటే చాలీ చాలని జీతంతో, తీరీ తీరని కోర్కెలతో గడిపేదానివి. చూశావా? నీ అదృష్టం ఎలా మారిందో! కార్లు, నౌకర్లు, ఏమంటావ్? ఇలాగే ఏవో అవాకులు చెవాకులట. మేడిపండే నా జీవితం'' అని కాసేపు బాధపడింది.

సుస్మిత కాసేపాగి ''కాత్యాయని గుర్తుందా?'' అంది.

''లేకేం. పెద్ద కళ్లు. డిబేట్స్‌లో నీతో పోటీ పడేది. వరకట్న విషయంపై మీ ఇద్దరు పోటాపోటీగా చర్చించారుగా''

''ఆ కాత్యాయినే! అత్తింటి ఆరళ్లకు వరకట్న పిశాచానికి బలైపోయింది''

సీత మాట్లాడలేకపోయింది.

''లాస్ట్ బెంచీలో కూర్చునే శిరీష, ఎప్పుడూ మాట్లాడుతూ లెక్చరర్స్‌తో చివాట్లు తినేది. మనందరం 'చాటర్‌బాక్స్' అనేవాళ్లం...

సీత మాటలకి మధ్యలోనే అందుకుంటూ సుస్మిత ''శిరీషదికూడా కాత్యాయనిలాంటి కేసే. వంటిపై కిరోసిన్‌పోసుకుని కాల్చుకుంది. కాత్యాయిని చనిపోయింది. కొంత అదృష్టం. బాడ్‌లక్ ఏమిటంటే

శిరీష బ్రతికింది. అబ్బ! కాలినగుర్తులతో ఇప్పుడు చూడలేం'' అంది.

''అవునే స్మితా! జీవితం భగవంతుడు వడ్డించిన విస్తరి. దాంట్లో మనకి నచ్చని ఐటమ్స్ వుండవచ్చు. లేకపోవచ్చు. నచ్చని పదార్ధాలే వడ్డించాడని తినలేదనుకో! ఆకలి. లేచిపోయామనుకో మనకే నష్టం.

అలాగే జీవితం! నచ్చని విషయాలే ఎదురవుతున్నాయని జీవితాన్నించి తప్పుకోవాలనుకున్నామనుకో. ఏం ప్రయోజనం? నచ్చే విధంగా మలచుకోవాలి. మార్చుకోవాలి. ఓర్చుకావాలి.

మృత్యుదేవత ఒడిలో సేద తీరాలనుకుంటే మనకి జన్మనిచ్చిన, మనం జన్మనిచ్చిన వారిని ఎవరు సేద తీరుస్తారు?

సమస్యలకి పరిష్కారం మృత్యువు కాదే'' అంది ఆవేశంతో సీత.

''ఏమిటే నీ ఫిలాసఫీ అండ్ లాజిక్? ఎందుకు మరీ కదిలిపోతున్నావ్''

''ఏం లేదు.వాస్తవం అది'' అంటూ సీత లేచివెళ్లి చెరోగ్లాస్ ఆరంజ్ జ్యూస్ తెచ్చింది.

ఆరోజు సాయంత్రమే సుస్మిత వెళ్లిపోయింది.

◆ ❖ ◆

సుస్మిత విజయవాడ వచ్చిన నాలుగు రోజులకు సీతనుండి ఓ ఉత్తరం వచ్చింది.

ప్రియమైన స్మితా!

నీవన్నట్లు ఆరోజు నేను మాట్లాడింది కొంత ఆవేశంతోనే. కాత్యాయిని, శిరీషలగూర్చి విన్నాక చాలా హర్ట్ అయ్యా. సునీత భర్తతో ఎడ్జస్ట్ అవలేక స్వతంత్రంగా బ్రతకడం కొంత బాగానే వుందికాని పరిమళలా సర్దుకుపోతే బాగుండేదేమో తల్లిదండ్రుల్ని కష్టపెట్టకుండా.

నీవు వాళ్లందరిని గూర్చి చెప్పినప్పుడు నేనూ ఎన్నోసార్లు చనిపోవాలనుకునేదాన్ని. వాళ్లగూర్చి విన్నాక చనిపోవాలనే కోరికకు జీవితకాలం వాయిదా వేస్తున్నా. పిల్లకి జన్మనిచ్చాకమనం వాళ్లగూర్చి ఎక్కువ ఆలోచించాలి. రాజీ పడడమే జీవితం.

మావారిని మార్చడానికే శతథా ప్రయత్నిస్తాను. నా నిర్ణయం ముందు నీ చెప్తున్నా.

ప్రియ స్నేహితురాలు

సీత

సీత హృదయంలో అంత బాధ వుందని తెలియని సుస్మిత మొదట కొంత బాధపడ్డా, ఆమె నిర్ణయానికి ఎంతో సంతోషించింది.

◆ ❖ ◆

# అతిపెద్దది



కాలిఫోర్నియా (అమెరికా)లోని సికోవియా జాతీయ పార్క్‌లో వుంది 83 మీటర్ల ఎత్తున్న పెద్ద వృక్షం ప్రాచీనమైనది. పెద్దచర్చి బసిలికా ఆఫ్ సెయింట్ పీటర్ (వాటికన్) పెద్ద మసీదు ఉమయడ్ (సిరియా) పెద్ద దేవాలయం అంకోర్‌వాట్ (కంబోడియా), పెద్ద హోటల్ రోసియా (మాస్కో-రష్యా) 3,200 గదులు.

-శ్రీశారద